తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
30 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## మానేరు రివర్ ఫ్రంట్ పనులపై మంత్రి తుమ్మల సీరియస్

### పనులు వేగవంతం చేయాలని ఆదేశం..

- మానేరు రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ పై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం
- మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



**కరీంనగర్ బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) :** మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతి, పెండింగ్ నిధులు, ప్రాజెక్టు పూర్తికి తీసుకోవాల్సిన చర్యల పై ఆదివారం రోజు అసెంబ్లీ కమిటీ హాల్ లో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టును వేగవంతం చేయాలని అధికారులకు మంత్రుల ఆదేశం చేశారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయి నివేదికల పై చర్చించారు. త్వరలో మానేరు రివర్స్ ఫ్రంట్ పై మంత్రుల క్షేత్ర స్థాయిలో పర్యటన, భూ సేకరణ, అంచనా వ్యయం, నీటిపారుదల, పర్యాటక శాఖ కు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, టూరిజం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### చిన్న పిల్లల అనారోగ్య సమస్యలకు

## స్వర్ణ ప్రాషణ దివ్య ఔషధం

### ఆయుర్వేద వైద్య నిపుణులు డా.రావణవేణి ప్రభాకర్..



**కరీంనగర్, మార్చి 29 (జనంసాక్షి):**

మానవ సేవయే మాధవసేవ అంటూ ఆయుర్వేద వైద్యులు డా.రావణవేణి ప్రభాకర్ చిన్న పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యల పట్ల ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తూ స్వర్ణ ప్రాషణ ఔషధంతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. స్థానిక కరీంనగర్ లోని భగత్ నగర్ లో గల శ్రీ సంహిత ఆయుర్వేద వైద్యశాల యందు ప్రతి పుష్యమి నక్షత్రం రోజున కేవలం వంద రూపాయలకే ఈ ప్రత్యేక ఔషధాన్ని ఇస్తున్నారు. ప్రతి నెల దాదాపు వంద నుండి నూట ఇరవై వరకు పిల్లలు ఈ శిబిరానికి వస్తున్నారు. ఈ సందర్భంగా డా. రావణవేణి ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ... ఈ గొప్ప ఔషధం ఆయుర్వేద గ్రంథం అయిన కాశ్యప సంహిత యందు చెప్పబడిన విధంగా తయారు చేసి ఇస్తున్నానని.గత ఏడాదిన్నర కాలంగా పిల్లలకు స్వయంగా ఇస్తున్నానని, పిల్లలలో శారీరక ,మానసిక ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు.ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాపక శక్తి, మేధా శక్తి, జీర్ణ శక్తి, వ్యాధినిరోధక శక్తి పెరిగిందని, మానసిక సమస్యలతో బాధపడుతున్న పిల్లల్లో సత్ఫలితాలు కనిపిస్తున్నాయని, ముఖ్యంగా మాటలు రాని పిల్లల్లో మాటలు వస్తున్నాయని చెప్పారు. ఈ ఔషధం ఇంకా ఎక్కువ మంది పిల్లలకు చేరాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల్లో ఏడిహెచ్ డి, ఏఎస్డి , ఏయుటిఐ ఎస్ఎం లాంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు స్వర్ణ ప్రాషణ ఔషధంతో కుదురుగా ఉంటున్నారని, మానసిక ఎదుగుదల మెరుగైందని చెప్పారు. తరచూ జలుబు, దగ్గు, చర్మ సమస్యలతో సతమతమవుతున్న పిల్లలని చిన్న పిల్లల డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లే అవసరం తగ్గిందని చెప్పారు.



### గాయత్రి విద్యానికేతన్ లో స్వచ్ఛభారత్ & వన మహోత్సవం గురించి (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే అవగాహన సదస్సు గాయత్రి విద్యా నికేతన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే సత్యనారాయణ ( అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్), ఎస్ రాఘవులు ( డిస్టిక్ స్వచ్ఛ భారత్ డైరెక్టర్ ) విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం మరియు వనమహోత్సవం (హరిత హారం) గురించి అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు స్వచ్ఛ భారత్ ద్వారా పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, అలాగే వనమహోత్సవం (హరిత హారం) ద్వారా చెట్లను నాటి పచ్చద నాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించడం మరియు చెట్లను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ కార్యక్రమం లో సూ చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు

### గన్నేరువరం లో రేణుక ఎల్లమ్మ తల్లి

### సిద్ధోగం మంగళవారం నాడు ఎల్లమ్మ బోనాలు

**గన్నేరువరం, మర్చి 29 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో గౌడ కుల బంధువుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగం సందర్భంగా ఆదివారం నాడు గ్రామ దేవతలు పోచమ్మ, ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్లకు బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ ఉపవాసం ఉండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం మహిళలు, ఆడపడుచులు గ్రామ వీధుల్లో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి డప్పు చప్పులతో శివశక్తుల పూనకాలతో నృత్యాలు చేస్తూ దీప, దూప నైవేద్యాలు సమర్పించి కోరిన కోరికలు తీర్చాలని అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎస్సై బుర్ర ఎల్లయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, గౌడ సంఘం మండల కోశాధికారి బుర్ర రాజ్ కోటి గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, మొగలిరేకులు సీరియల్ యాక్టర్ శ్రీరామోజు సుమన్ కుమార్, ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీధర్ గౌడ్, కోశాధికారి బుర్ర చిన్న మల్లేశం గౌడ్, సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు బుర్ర రాములు గౌడ్,బుర్ర ముత్తయ్య గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, మండ దిలీప్ గౌడ్, ముత్యం అంజయ్య గౌడ్, బుర్ర అంజయ్య గౌడ్,బుర్ర మల్లయ్య గౌడ్, వగర మల్లయ్య మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### భగత్ నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో

## ఘనంగా చిన్నారుల 'గజ్జె పూజ' కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ కోలగాని శ్రీనివాస్
- డిప్యూటీ మేయర్, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్, మార్చ్ 29 (జనంసాక్షి):**

నగరంలోని భగత్ నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో చిన్నారుల 'గజ్జె పూజ' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు ఆధ్వర్యంలో, ప్రముఖ నృత్య కళాకారిణి సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్నారుల నృత్య ప్రదర్శనలను తిలకించి, వారిని సాదరంగా అభినందించారు. భారతీయ సంస్కృతిని, కళలను చిన్నతనం నుంచే అభ్యసించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కు కదలిరండి

### జిల్లా కార్మిక సంఘాల జాయింట్ సమావేశం పిలుపు



**గోదావరిఖని, జనంసాక్షి :**కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఈ.నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ఐ ఎన్ టీ యూసీ భూమల చందర్.. ఏఐటీయూసీ కడారి సునీల్.. సిఐటియు ఏ ముత్యం రావు.. టియుసిఐ తోకల రమేష్..ఐ ఎఫ్ టి యు బి అశోక్ హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన పెద్దపల్లి జిల్లాలో ఆల్ డిపార్ట్మెంట్లు, కంపెనీలు కార్క ణాలు, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్ ,సింగరేణి. అన్ని మండల కేంద్రాలు గోదావరి ఖని పారిశ్రామిక ప్రాంతం, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడుల ను. అమలు చేయడం లేదని ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికీ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసుకొని కార్మిక వర్గాన్ని ఆదుకొని కార్మిక చట్టాలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్మిక సంఘాల ప్రతినిధులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, సిపెల్లి రవీందర్, ఈసంపల్లి రాజేందర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, రాజేశ్వరరావు, ఎడ్ల రవికుమార్, మట్ల సమ్మయ్య, చింతల శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత లేని డివిజన్ గా తీర్చిదిద్దుదాం

### మహిళల విద్యే అభివృద్ధికి ప్రతీక

-మహిళలందరికీ సాయంత్రం పాఠశాల ఏర్పాటు

సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య పిలుపు



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పొరేషన్ పరిధి 41వ డివిజన్లో ఉల్లాస పథకంలో భాగంగా ఈరోజు నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యతను నేర్పించడంతోపాటు ఆదివారం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష కార్యక్రమానికి ఆ డివిజన్ కార్పొరేటర్ సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మెప్మా సి ఓ శమంతక మణితో కలిసి సూర్య గారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్లో 41వ డివిజన్ అన్నింటికంటే భిన్నమైన డివిజన్ గా అభివృద్ధి చేయడంలో మహిళా సోదరీమణులు సహకరిం చాలని కోరారు. ఎక్కడైతే మహిళలు ఎక్కువ శాతం విద్యను అభ్యసించి అక్షరాస్యత కలిగిన మహిళలు ఉంటారో ఆ ప్రాంతం అన్ని ప్రాంతాల కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతుందని అందుకోసమని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (యు ఎల్ ఎల్ ఏ ఎస్) పథకం ద్వారా వీలైనంతమంది నిరక్షరాస్య మహిళలు విద్య నేర్చుకోవాలని సూర్య అభిప్రాయపడ్డారు. ఒక డివిజన్ అభివృద్ధి అంటే ఆ డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పన కాకుండా నిరక్షరాస్యులకు అక్షరాస్యత కల్పించడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లాంటి పనుల వల్ల కూడా డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాఖ్య సంబంధించిన ఆర్పీలతో మాట్లాడుతూ మన డివిజన్ కు సంబంధించిన నిరక్షరాస్యుల జాబితా తయారు చేయాలని వారందరికీ త్వరలో ఒక పాఠశాలను ఏర్పాటు చేసి రెండు నెలలపాటు తన సొంత ఖర్చులతో డివిజన్లోని నిరక్షరాస్య మహిళలందరికీ విద్య నేర్పించడానికి ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా సూర్య మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు స్వర్ణలత, సరోజ, సుశీల, సభ్యులు దేవలక్ష్మి, రాధా ,ప్రమీల, సురేఖ, కళావతి, లక్ష్మీ, పోచమ్మ, సమ్మక్క, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే --రాజమార్గం :మున్సిఫ్ మేజిస్ట్రేట్లు

**గోదావరిఖని, జనంసాక్షి :**రాజీ మార్గమే రాజమార్గమని గోదావరిఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు నల్లాల వేంకట సచిన్ రెడ్డి ,స్వారిక ,వెంకటేష్ దుర్వ అన్నారు.జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని ఖని మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ లోని మున్సిఫ్ కోర్టులలో నిర్వహించిన లోక్ అదాలత్ లో వారు పాల్గొని మాట్లాడారు.చిన్న చిన్న కారణాలతో నేరాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరిగుతూ..డబ్బు సమయాన్ని వృధా కాకుండా లోక్ అదాలత్ లతో రాజీ కుదుర్చు కోవచ్చన్నారు.అనతరం వివిధ కేసులలో ఇరుపక్షాల ఆమోదం తో రాజికుదుర్చారు.ఇక్కడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ సందీప్ ,లోక్ అదాలత్ సభ్యులు సంజయ్ కుమార్ సత్యనారాయణ,కుమార్ ముచ్చకుర్తి,నూతి సురేష్ కుమార్,సబా తబస్సుం,ప్రదీప్ కుమార్, రామటెంకి శ్రీనివాస్తో పాటు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పలు రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి

### ఉగాది పురస్కారాలు అందజేత




**గోదావరిఖని, జనంసాక్షి :**కోల్ బెల్ట్ ప్రాంతంలో పలు రంగా లలో ప్రతిభావంతులను గుర్తించి హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ నల్లవజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయడం ప్రశంసనీయమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ను అతిథులు అభినందించారు. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఎన్సీపీ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ మేకల శ్రీధర్ యాదవ్, సాంస్కృతిక సారథి రాష్ట్ర బాధ్యులు అంతడుపుల నాగరాజు, ఇతర అతిథులు మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ విశేష సేవలందిస్తున్న వారు తమ సేవలకు గుర్తింపుగా ఒక చిన్న ప్రశంస కోరుకోవడం సహజమని, రాష్ట్ర వ్యాప్తంగా కోల్ బెల్ట్ విస్తరించి ఉన్న ప్రాంతాలలో సింగరేణి సంస్థతో బంధం, అనుబంధం ఉన్న కవులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులు, పాత్రికేయులు, వైద్యులు తదితర రంగాలవారికి అవార్డులు అందజేయడం ప్రశంసనీయమన్నారు. దేశ, విదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తారా ఆర్ట్స్ అకాడెమీ గోదావరిఖని వేదికగా 2021, 2023, 2026 లో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. కాగా కార్యక్రమానికి ముందు అతిథులు, పురస్కార గ్రహీతలకు నిర్వాహకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంస్థ అధ్యక్షులు సంకె రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన ఈద రామ్ చందర్, పందిల్ల శ్యాం సుందర్, డాక్టర్ జి.రమేష్ బాబు, శ్రీనిధి, జి.మోహన్, బోడకుంట వెంకటరాజం, తిప్పబత్తిని అంజయ్య, గంధం శ్రీనివాస్, కొమ్ము అశోక్ తదితరులకు నల్ల వజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ బృందం సంగీత విభావరి, కళాకారుల నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి, దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్,చంద్రపాల్, చీకటి అంజయ్య, కనకం రమణయ్య, చల్లా ప్రవీణ్, గజెల్లి రాజలింగు, పెద్దుల్ల శ్రీనివాస్, పలు జిల్లాలకు చెందిన పురస్కార, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో

### మొత్తం 8,120 కేసులు పరిష్కారం

**84 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.61,00,626/- తిరిగి అందజేత**



**గోదావరిఖని, జనంసాక్షి :**జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న (కాంపౌండబుల్) ఐపిసి కేసులు 674, ఎస్ ఎల్ ఎల్ కేసులు 17 పరిష్కరించబడ్డాయి.ఇ-పెట్టి కేసులు 2,537 పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4,892 పరిష్కరించబడ్డాయి.మొత్తం 8,120 కేసులు పరిష్కరించబడ్డాయి. సైబర్ నేరాలకు సంబంధించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 75 కేసుల్లో బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం రూ.33,10,325/- సి సి పి ఎస్ పోలీస్ స్టేషన్, రామగుండంలో నమోదైన 9 కేసుల్లో బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం రూ.27,90,301/-మొత్తం 84 సైబర్ నేరాలకు సంబంధించి బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం రూ.61,00,626/- అందజేయబడిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించబడగా, పెండింగ్ కేసుల పరిష్కారంతో ప్రజలకు సమయం మరియు ఖర్చు ఆదా అయిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేసుల పరిష్కారానికి సహకరించినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో ఈ విజయవంతమైన ఫలితాలు సాధించబడ్డాయని పేర్కొన్నారు.గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు,కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను స్వయంగా కలిసి రాజీ మార్గమే ఉత్తమ మార్గ మని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగు తుందని అవగాహన కల్పించ దంతో లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బందిని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు అభినంది ంచారు. త్వరలో సిబ్బందికి మరియు ప్రతిరోజూ మానిటరింగ్ చేసిన అధికారులకు రివార్డులు అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,కోర్టు డ్యూటీలను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన అధికారులు,సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గన్నేరువరం, మార్చి 29 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన అధ్యక్షుడు గౌరవ శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షులు గుండా పరశురాం గౌడ్ పూలమాల వేశారు. ఈసందర్భంగా దామెర సత్యం మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అన్న నందమూరి తారక రామారావు 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి 44 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగింది. తెలుగు ప్రజల ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు అన్న ఎన్టీఆర్ . పేద బడుగు బలహీన మైనార్టీ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగింది.. ఎన్టీఆర్ నాయకత్వం వల్లే తెలుగు ప్రజల్లో ఆత్మ గౌరవం పెరిగింది. వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీ నేటికీ ప్రజల కోసం పనిచేస్తుంది. ఆ మహానేతను స్మరించుకుంటూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోలుమాల సదానందం, పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల వెంకటేశం,సీనియర్ పార్టీ నాయకులు పి.పోచయ్య, ఎస్ తిరుపతి, బి.తిరుపతి రెడ్డి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందువులు సంఘటితం కావాలి




**ఆర్మూర్,మార్చి 29 (జనంసాక్షి)** ఎవరికి ఏ ఆపద వచ్చినా హిందువుగా ప్రతిఘటించి సంఘటితం కావాలని ఆధ్యాత్మిక గురువు విశ్వ బ్రహ్మజీ వీరధర్మస్వామి అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని కుక్కల గుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన సమితి పెర్కిట్ బస్తి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక గురువు విశ్వ బ్రహ్మజీ వీరధర్మస్వామి,ఆర్ఎస్ఎస్ ప్రధాన వక్త కల్వకురి ప్రభు కుమార్,ఆచార్య సేవాసమితి శుభదేవ్ పాండే,ఆర్మూర్ ప్రముఖులు ఫౌండేషన్ చైర్మన్లు ఈరావత్రి రాజశేఖర్,అయ్యప్ప శ్రీనివాస్,పలువురు నాయకులు హాజరైనారు.భారతమాత చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను నా దేశం అనే భావన హిందువుగా ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు.గడప లోపల కులం,గడప దాటితే హిందువుగా దేశ రక్షణలో ముందుండాలన్నారు.తల్లిదండ్రులు దేశాన్ని కాపాడిన ప్రాణ త్యాగులను స్మరిస్తూ, వారి విలువలను గుర్తు చేయాలన్నారు.దేశంలో కుటుంబ వ్యవస్థ ముఖ్యమని చెప్పారు. వేషధారణ,ఆహారపు అలవాట్లు,పర్యావరణ పరిరక్షణ సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్క పౌర విధిగా భావించాలన్నారు.గతంలో హిందువుల రక్షణకు పార్టీలు ఉండేవని చెప్పారు.కనీసం హిందువుల రక్షణకు నిలిచే వాటికి మద్దతుగా నిలవాలన్నారు.ఇతర దేశాలలో యుద్ధ వాతావరణం సాగుతుంటే కేంద్రంలో బలమైన నాయకత్వంతో దేశంలో ప్రశాంత వాతావరణం నెలకొందని చెప్పారు.భారతదేశంలో ఆర్థిక మాంద్యం అనే మాట ఒక ఊహ మాత్రమే అని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐదు వేల మంది పైగా హిందువులు పాల్గొని విజయవంతం చేశారు.

# పిట్లంలో ఘనంగా కుస్తీ పోటీలు



**పిట్లం మార్చి 29(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని ఆదివారం నాడు గడి దగ్గర సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. ప్రాచీన సాంప్రదాయాలను సజీవంగా నిలుపుతూ యువతలో స్ఫూర్తిని రగిలించేలా ఈ కుస్తీ పోటీలు ఎంత ఉత్సాహంగా నిర్వహించారు. కుస్తీ పోటీలు ఏర్పాటు చేయగా ఈ కుస్తీ పోటీలను తలకించేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుస్తీ పోటీలలో తలపడేందుకు చుట్టుపక్కల మండలాలతో పాటు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. చిన్నారుల నుంచి మొదలైన కుస్తీ పోటీలు మల్లయోధులు ఆసక్తి చూపించారు. పది రూపాయలతో ప్రారంభమైన కుస్తీ పోటీలు 3000 రూపాయలు వరకు సాగాయి. చిట్ట నాసిక గణేశ్ చివరి కుస్తీ గెలుపొందిన వారికి నగదు బహుమతిని కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతి తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ శపథం రెడ్డి, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఇమ్రోజ్, మోయిన్ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ప్రాంతంలో కరాటే విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాన్ని విక్టరీ షోటోకన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని ప్రాంతాలకు చెందిన సుమారు 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు.లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉదయం నుంచే నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. క్రమశిక్షణ, సాధన, నైపుణ్యాలను పరిశీలించి అర్హత సాధించిన విద్యార్థులకు తగిన స్థాయి బెల్టులను నిర్ణయించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి బెల్టులు, ధృవపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా విక్టరీ షోటోకన్ కరాటే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ముఖ్య పరీక్షాధికారి రంగు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ కరాటే ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం పెరుగుతుందని తెలిపారు. చిన్నారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీఎస్‌కేఏఐ అధ్యక్షుడు కోమాకుల సదాశివుడు, టి ఎస్ కె డి ఏ రాష్ట్ర కార్యదర్శి మల్యాల రామస్వామి, 30వ డివిజన్ కార్పొరేటర్ అసిఫ్ పాషా, 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపల్లి విజయ మల్లేష్, 32వ డివిజన్ కార్పొరేటర్ మమతా కుమారస్వామి హాజరై విద్యార్థులను అభినందించారు.అలాగే ఎన్టీపీసీ పోలీసు ఉపాధికారి ఉదయ్, ప్రత్యేక శాఖ ఉపాధికారి రామకృష్ణ, వైద్యులు గోపికాంత్, నిర్మాణ రంగానికి చెందిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కరాటే గురువులు ఒడ్డేపల్లి సురేష్, బోయపోతు రాము, ముక్కెర చంద్రశేఖర్, చెట్టి రమేష్, ఓర్సు లక్ష్మణ్, ఒడ్డేపల్లి నవీన్ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్



**రామగిరి, ( జనంసాక్షి ):** పరిశుభ్రమైన గ్రా మంగా చందనాపూర్ గ్రామాన్ని తీర్చి దిద్దడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలోని ప్రతి ఒక వార్డు కి చెత్త కుండీ ఏర్పాటు చేశారు. ఇళ్ల లోని చెత్తని రోడ్ల పైన వేయక ుండా నేరుగా తీసుకొని వచ్చి చెత్త కుండీలో వేయాలని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిం చాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం తరపు న గ్రామ ప్రజలకి విజ్ఞప్తి చేశారు. లేనిచో తగు చర్యలు తీసుకోక తప్పదు అన్నారు . చెత్త లేని పరిశుభ్రమైన గ్రామమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న తమకు సహకరించాలని చందనపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండా మంజుల - శ్రీనివాస్ గ్రామ ప్రజలను కోరారు.

# బిజెపి కార్యకర్తలకు ప్రశిక్షణ కార్యక్రమం

**గోదావరిఖని, జనంసాక్షి :**భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 5 మండలాల కార్యకర్తల ప్రశిక్షణ శిబిరం గోదావరిఖని శారదా నగర్ శిశు మందిర్ లో ఆదివారం నిర్వహించారు.ఈ శిబిరంలో బీజేపీ దేశం మొత్తం కార్యకర్తల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుతుందని దానిలో భాగంగా 7 కాలంశలలో కార్యకర్తల శిక్షణ ఇవ్వడం జరిగింది.బీజేపీ సైద్ధాంతిక భూమిక, చరిత్ర వికాసం, కార్య పద్ధతి, కార్య విస్తరణ, బూత్ నిర్మాణం, మన్ కి బాత్,అంత్యోదయ, కేంద్ర ప్రభుత్వ పతకాలు,సోషల్ మీడియా వంటి అంశాలతో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి,జిల్లా ప్రశిక్షణ వర్గల కన్వీనర్ గొట్టేముక్కుల సురేష్ రెడ్డి,బీజేపీ కార్పొరేటర్ తోట మమత కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలమూరి వనిత, రావుల రాజేందర్, ప్రశిక్షణ జిల్లా కో కన్వీనర్ కోమల్ల మహేష్, రామగుండం వర్గ ప్రభారీ ముస్కుల భాస్కర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి సోమరాపు లావణ్య,మండలాల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, ఊరగొండ అపర్ణ,ఐత పవన్, ఆకుల శశి కుమార్,పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మి నర్సయ్య,కాసిపేట శివాజీ, కొండపర్తి సంజీవ్,మచ్చ విశ్వాస్, మాదరబోయిన రాకేష్ తదితరులతో వివిధ మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.



# సకాలంలో రక్తాన్ని అందజేయడం అభినందనీయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీ కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విశాల్ రెడ్డి సహకారంతో రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిం దని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తనిధి కేంద్రాలలో రక్త కొరత ఏర్పడడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువత మానవత దృక్పథంతో రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతగా నిలిచిన విశాల్ రెడ్డికి,సహకరించిన సాయి కృష్ణకు అభినందనలు తెలియజేశారు.

# 42 శాతం బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి ప్రభుత్వం



**ముస్తాబాద్ మార్చి 29( జనం సాక్షి)**బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పోలాస నరేందర్ బీసీ సంఘం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ ఆదేశాల మేరకు ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చికోడ్ గ్రామంలో బీసీ సాధికార సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య మరియు మండల ఉపాధ్యక్షులు మాచర్ల బాలయ్య గారి ఆధ్వర్యంలో మరియు చీకోడ్ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు ఉప సర్పంచ్ గారి అధ్యక్షతన బిసి సాధికారిక సంఘం గ్రామాధ్యక్షులుగా గున్నాల గణేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంతుల నరేష్ బాద నరేష్ మరియు బీసీ సాధికారిక సంఘం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు సురోజుల నరేంద్ర చారి మరియు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి శేఖర్ చారి పాల్గొనడం జరిగింది బీసీ సాధికారిక సంఘం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు సుద్దాల దేవయ్య బాధ నరేష్ మాట్లాడుతూ 42 శాతం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఈ ప్రభుత్వం మీద బీసీలందరం ఏకమై దండయాత్ర చేస్తామని లేదంటే ప్రభుత్వం మెడలు వంచి 42,రిజర్వేషనీ సాధించేవరకు అందరం కలిసికట్టుగా పోరాటం చేస్తామని చెప్పడం జరిగిందిరి

# విజయవంతమైన అమ్మకు అక్షరమాల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29 (జనం సాక్షి)**అమ్మకు అక్షరమాల ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఎన్ ఐ ఓ ఎస్ ఎఫ్ ఎల్ ఏ ఎన్ టి పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ పరీక్షలకు మొత్తం 16,331 మంది అభ్యాసకులు నమోదు చేసుకోగా, వారిలో గణనీయమైన సంఖ్యలో అభ్యాసకులు హాజరై పరీక్షలు రాశారు.పరీక్షల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 526 మంది డి ఆర్ డి ఏ – సెర్ప్ సిబ్బందిని ఇన్విజిలేటర్లుగా నియమించారు. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అభ్యాసకులకు అనుకూలమైన వాతావరణం కల్పించారు.ఈ పరీక్షలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, అదనపు ప్రాజెక్ట్ అధికారి విజయ లక్ష్మి, డీపీఎంలు, జిల్లా వయోజన విద్యా ప్రాజెక్ట్ అధికారి, జిల్లాలోని ఏపీఎంలు, ఎంఈఓలు మరియు డి ఆర్ డి ఏ – సెర్ప్ సిబ్బంది పర్యవేక్షించారు. వారు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణను సమీక్షించారు.అధికారులు పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సిబ్బంది కృషిని అభినందించారు. వయోజనులలో అక్షరాస్యత పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

# మున్నూరుకాపు సంఘ స్థలంలో షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఎడపల్లి, మార్చి 29 ( జనంసాక్షి )** : ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం స్థలంలో షెడ్డు నిర్మాణ పనులను సంఘం బాధ్యులు ప్రారంభించారు. ఈ మేరకు షెడ్డుకు సంబంధించిన కొలతలను సంబంధిత ఇంజనీరు తీసుకోవడం జరిగింది. అనంతరం షెడ్డు నిర్మాణానికి అవసరమయ్యే ప్రణాళికలను మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు చర్చించడం జరిగింది. గ్రామంలో పెద్ద సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులకు ఇప్పటివరకు సంఘ భవనం ఉన్న దాఖలాలు లేవు. అయితే గతంలో ప్రభుత్వం అందించిన స్థలంలో నేడు మున్నూరుకాపు సంఘం భవనంను నిర్మించేందుకు గ్రామంలోని అన్ని తర్వాల పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రణాళికలను సైతం రూపొందించుకోవడం జరిగింది. దాంతో నేడు షెడ్డు నిర్మాణం ద్వారా సంఘం భవన నిర్మాణానికి మొదటి అడుగు వేసినట్లు అయింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కంజర్ రామకృష్ణ, కోశాధికారి ఆకుల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బర్దిపూర్ ప్రవీణ్, సహాయ కార్యదర్శి కంజర్ వినాయక రాజు, ఇతర ప్రతినిధులు బర్దిపూర్ అశోక్, కట్కం సుధాకర్, కట్కం నడిపి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీకి ఆడ, మగ లింగ నిర్ధారణ ద్వారా తెలియజేస్తే పదివేల జరిపాల జైలు శిక్ష



**ముస్తాబాద్ మార్చి 29 (జనం సాక్షి)** ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసి జిల్లాలోని ముస్తాబాద్ మండలంలోని ప్రవేట్ ఆసుపత్రుల స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలు యందు రికార్డులను, స్కానింగ్ సెంటర్ల మిషన్లను పరిశీలించినారు. ఫారం ఆడిట్లను పరిశీలించి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలు సంతకాలు తీసుకొని, గర్భిణీ స్త్రీ స్కానింగ్ వివరాల ఫిలింను జత పరచాలని సూచిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా గర్భిణీ స్త్రీ కి ఆడ మగ (లింగ నిర్ధారణ) అని సైగల ద్వారా తెలియజేసిన వారి స్కానింగ్ సెంటర్ లను చీజ్ చేస్తామని, 10,000 రూపాయల జరిమానా విధిస్తూ, మూడు సంవత్సరాల.జైలు శిక్ష విధిస్తామని స్కానింగ్ నిర్వాహకులకు సూచిస్తూ, రిజిస్ట్రేషన్ లేని ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహించినట్లయితే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, నవీన పాల్గొన్నారు.

# దీనదయాళ్ అంత్యోదయ సూత్రం ప్రతీ కార్యకర్తకు మార్గదర్శకం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి



**బోధన్, మార్చి 29 ( జనంసాక్షి )** : పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సూత్రం ప్రతి కార్యకర్తకు మార్గదర్శకంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి స్పష్ట చేశారు. ఆదివారం బోధన నియోజకవర్గం నవీపేట్ మండలంలోని జన్నేపల్లిలో నిర్వహించిన బోధన్ నియోజకవర్గ పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల్లో బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొన్ని దిశానిర్దేశం చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎంపీఆర్) మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు దేశాభివృద్ధికి దారితీసే శక్తివంతమైన మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణ తరగతులు కార్యకర్తలకు కేవలం రాజకీయ అవగాహన మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు మరియు సేవా భావాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను లోతుగా అర్థం చేసుకుని, ప్రజల మధ్యకి వెళ్లి సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలి అని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న నాయకత్వం దేశాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తోందని, అదే దారిలో నియోజకవర్గ స్థాయిలో కూడా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, సేవే లక్ష్యంగా పనిచేస్తే విజయం స్వయంగా వస్తుందని అన్నారు. ఈ తరహా శిక్షణ తరగతులు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని, పార్టీ బలోపేతానికి దోహదపడతాయని ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండాలని, ప్రజా సేవనే పరమ ధర్మంగా భావించి పనిచేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి గారు, వివిధ మండలాల అధ్యక్షులు సరిన్, ఇంద్రకరణ్, పసులోటి గోపి కిషన్, గంగాధర్, జిల్లా నాయకులు కూరెళ్ల శ్రీధర్, పిల్లి శ్రీకాంత్, రాధా, మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ఆదినాథ్,ప్రజాప్రతినిధులు వంశీ మోహన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీనెక్స్ సీడ్స్ కంపెనీ సోల్జర్ 888తో అధిక దిగుబడులు

## తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు



**చిగురుమామిడి మార్చి29 (జనంసాక్షి):**జినెక్స్ సీడ్స్ కంపెనీ సోల్జర్ 888 మొక్కజొన్న విత్తనాలతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆ కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రాజశేఖర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ శివారులో బరిగెల స్వప్న రవీందర్ అనే రైతు వేసిన మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శనను ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ జినెక్స్ సీడ్స్ కంపెనీ సోల్జర్888 మొక్కజొన్న అన్ని రకాల రోగాలను తట్టుకునే గుణం కలదని,రోగ నిరోధక శక్తి ఎక్కువ ఉంటుందన్నారు.పొడువు అయినా గుండ్రటి కంకితో అధిక వరుసలు కలిగి ఉంటుందని,విత్తనాలు అధిక బరువు ఉంటాయని రైతులకు వివరించారు.గాలి వానలకు సైతం పడిపోకుండా తట్టుకోని నిలబడగలిగే శక్తి ఈ కంపెనీ సీడ్ కు ఉందని తెలిపారు.ఖరీఫ్,రబీ రెండు సీజన్ లో ఈ మొక్కజొన్నను రైతులు వేసుకొని అధిక లాభాలు పొందాలని,కేవలం 120రోజులకు పంట చేతికి వస్తుందనిరైతులకు వివరించారు.అనంతరం రైతు స్వప్నను శాలువా కప్పి ఘనంగా సన్మానించి,కూల్ వాటర్ క్యాన్ ను అందజేసి అభినందించారు.జినెక్స్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ చిగురుమామిడి శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ అవునూరి సతీష్ మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో అధిక దిగుబడుల కోసం జినెక్స్ సీడ్స్ కంపెనీ సోల్జర్ 888 ను రైతులు ఎంపిక చేసుకోవాలని,ఎకరాకు 38నుండి 42క్వింటాళ్ల దిగుబడి వస్తుందని సతీష్ తెలిపారు.ఈ మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి లంబడిపల్లె,పీచుపల్లె సీతారాంపూర్,చిగురుమామిడి తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కంపెనీ అధికార ప్రధానిధి ఏరియా సేల్స్ మేనేజర్ రాజశేఖర్,ఫీల్డ్ స్టాఫ్ శివ కుమార్,జినెక్స్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ చిగురుమామిడి శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ అవునూరి సతీష్,రైతులు తేలు వెంకన్న యాదవ్,యాళ్ల జనార్దన్ రెడ్డి,చందబోయిన రాజు,ఐరెడ్డి భగవాన్ రెడ్డి,కయ్యం వీరన్న,రైతులు పాల్గొన్నారు.

## ముస్తాబాదులో లో వోల్టేజ్ సమస్య తీరుస్తున్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి



**ముస్తాబాద్ మార్చి 29 (జనం సాక్షి)**ముస్తాబాద్ పట్టణ ప్రజల లో వోల్టేజ్ వల్ల ప్రజలు పందులకు గురయ్యారు. అది దృష్టిలో పెట్టుకొని మండుటెండను లెక్కచేయకుండా దగ్గరుండి ఉదయం 10 నుండి సాయంత్రం వరకు ఎండను లెక్క చేయకుండా దగ్గరుండి పనులు పరిశీలిస్తూ 33/11 కె.వి సబ్ స్టేషన్ లో 5 ఎం బి ఏ, కోటి రూపాయల పైన సమర్థం వల్ల సబ్స్టేషన్ ఏర్పాటు చేయడం పట్టణ ప్రజల చిరకాల కోరిక నెరవేరుస్తున్న ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సమస్యను తీరుస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణంలో లో వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉండేది. వ్యవసాయ రైతులకు గాని, ఇంటి వినియోగదారులకు గాని ఫ్యాన్లు కూడా తిరగలేని పరిస్థితి ఉండేది. అటు వ్యవసాయ పొలాల వద్ద కూడా మోటార్లు నడవలేక పోయేటి పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా పోతుంది. దాదాపు 20 సంవత్సరాల పైన మనకు ఎటువంటి సమస్య లేకుండా పోతుంది . ఈ సామర్థ్య వైపు చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇప్పుడు ఈ కల నెరవేరిందని అన్నారు. ముస్తాబాద్ సబ్ స్టేషన్ లో పనులు దాదాపు వారం రోజుల్లో పూర్తి అవుతాయి కాబట్టి వినియోదారులు సెస్ సిబ్బందికి సహకరించాలి, టి ఆర్ ఈ , ఏఈ, బూడిది రమేష్, హైదరాబాద్ నుండి సిబ్బందితో వచ్చి పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు, ముస్తాబాద్ సెస్ సిబ్బంది పనులు చేస్తున్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్న బీఆర్ఎస్ నాయకులు

## జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్




**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి):** రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై చేస్తున్న ఆరోపణలు బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదాని జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. ఆదివారం ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, వ్యాల్ల హరీష్ రెడ్డిలు శాసనసభ్యుడిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన 18వ డివిజన్ కార్పోరేటర్ చక్రపాణి ఎదుగుదలను చూసి ఓర్వలేకే చిన్న విషయాన్ని కార్పొరేటర్పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మేము ప్రజలకు జవాబు దారిమని, బీఆర్ఎస్ పార్టీకి కాదన్నారు. సుమారు 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నియోజకవర్గంలో రెండు మండలాల్లో పాలకుర్తి, అంతర్గాం ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు, 200యూనిట్లు ఉచిత విద్యుత్ గృహజ్యోతికి జరుగుతున్నాయని అదే విధంగా ఆరు గ్యారెంటీల అమలులో రామగుండం నియోజకవర్గం ముందుందని అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశం లో కాంగ్రెస్ శ్రేణులు మోతుకూ అవినాష్, మార్క రాజు, బండ్ల రమేష్ రెడ్డి, మారం కుమార్, మారుపాక ఓదెలు, బూర్ల సంపత్, నాగవెల్లి శంకర్, ఊదరి నరేష్, ఊదర అశోక్, మహేష్, ఏసు, బాధ పోశం, చేతన్, నరేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు శుద్ధ జలాన్ని సరఫరా చేయాలి

## టీబీజీకేస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-2 ఏరియా కాలనిలో గత 15 రోజులుగా కార్మిక కుటుంబాలు నీటి ఎద్దడితో శుద్ధ జలాలు ప్రతిరోజు సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ టీబీజీకేస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కాలనీలోని ఫిల్టర్ బెడ్లను పరిశీలించి మాట్లాడారు. వేసవి తీవ్రత రాకముందే గత 15 రోజులుగా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మైన్ వాటర్ కలిపి ఇస్తున్న కూడా ప్రతిరోజు సరఫరా చేయడం లేదని ఏ సమయానికి, ఎన్నిరోజులకు ఇస్తారో తెలియని పరిస్థితుల్లో గృహిణిలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సరఫరా అవుతున్న మురికి నీరు కూడా నిత్యావసరాలకు తప్ప తాగడానికి వినియోగించే పరిస్థితిలో లేవని వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి గోదావరిలో అడ్డుకట్ట వేసి ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి వాటిని వాడుకున్ననే విధంగా ఫిల్టర్ బెడ్ల ద్వారా ఫిల్టర్ చేసి శద్ధ జలాన్ని కార్మిక కుటుంబాలకు సరఫరా చేసే తగిన ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గత ఆరు నెలలుగా ఆర్జీ-1 ఏరియా ఓల్డ్ సి హెచ్పి వద్ద పైప్ లైన్ డ్యామేజ్ అయి రోజుకు లక్ష లీటర్ల వరకు వృధాగా భూమి పాలవుతున్న దాన్ని ఆరికట్ట లేకపోవడం శోచనీయమన్నారు. వెంటనే దానిపై సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకొని నీటి వృధాను ఆరికట్టాలని కోరారు. కాలనీవాసులకు ప్రతి రోజు నీటి కొరత తీర్చాలని కోరారు. ఆయన వెంట నాయకులు బేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, చంద్రశేఖర్, రవి, రాకేష్, సంజీవరెడ్డిలు ఉన్నారు.

# అరైవ్ అలైవ్ ఫేజ్-03"లో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) :** "అరైవ్ - అలైవ్ ఫేజ్-03" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దపల్లి రూరల్ ఎస్సై బి.మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం లోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించ బడం జరిగింది. ఈ కార్యక్రమానికి అగర్వాల్ హాస్పిటల్కు చెందిన వైద్యులు గ్రామానికి విచ్చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా, 5 మందిని కటారాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత పై, ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపత్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దాడులు పునరావృతమైతే సహించేది లేదు

**○పోరాటాలకు మాకు కొత్తేమి కాదు**

**○బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యుడు చందర్**



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి):** పది సంవత్సరాలు ప్రశాంతంగా వున్న రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దాడులకు పాల్పడుతుందని ఇలాంటి దాడుల సంస్కృతిని మానుకోవాలని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యుడు కోరుకంటి చందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. బీఆర్ఎస్ నాయకుడు గూడెల్లి రాంచందర్పై కాంగ్రెస్ కార్పోరేటర్ చక్రపాణి 26న రాత్రి దాడికి పాల్పడడంతో ఆదివారం రాంచందర్ ఇంటికి వచ్చి ఆయనను పరామర్శించి మాట్లాడారు. రాంచందర్ పై దాడి చేయడంలో కాంగ్రెస్కు ఏలాంటి సంబంధం లేదని తేటతెల్లమవుతుందన్నారు. గొడవ జరిగిన స్థలంలో సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించి న్యాయం నిర్ధారణ చేయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఎవరు ఆందోళనకు గురి కావద్దని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. కష్టకాలంలో అండగా ఉన్న కార్యకర్తలకు తనతోపాటు పార్టీ అధిష్టానం అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా మంచి పాలన అందించాలని, ఇష్టానుసారంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై గుండాయిజం చేసి దాడులకు పాల్పడటం అవివేకమన్నారు. ఇలాంటి దాడులను తిప్పికొట్టడం తమకు ఉద్యమాల నుండి పురుడు పోసుకున్న బీఆర్ఎస్ పార్టీకి తెలుసునని అన్నారు. ఇలాంటి దాడులు మరల పురావృతమైతే ఊరుకునేది లేదన్నారు. పోలీసులు కూడా ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే వత్తాసు పలుకడం అన్యాయమన్నారు. ఆయన వెంట కార్పోరేటర్స్ మందల రమకిషన్ రెడ్డి, తాళ్ల చినరాజయ్య, నాయకులు మేడి సదయ్య, కోంద్ర స్టాలిన్గౌడ్, మురళీధర్రావు, నారాయణదాసు మారుతీ, దాసరి బాలరాజు, ముస్కే శ్రీనివాస్, ఎరవెల్లి శ్రీనివాస్రావు, పులి రాకేష్, ముక్కెర మొగిలి, కుమార్నాయక్, కుమార్యాదవ్, ఉదయ్, ఠాగూర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ పెద్దపల్లి జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం



**పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో గౌడ ప్రజా ప్రతినిధులకు, గౌడ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సభ అధ్యక్షుడు అంజి గౌడ్ ఈ సందర్భంగా గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు మొన్న జరిగిన గ్రామపంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సి లర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు షాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పెద్దపల్లి గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అంటేనే కష్టాన్ని నమ్ముకుని ప్రతి ఒక్కరికి సహాయం చేయడంలో ముందుండే మన సంఘం నివేదిత సంఘాలుగా విడిపోయి మనం ఐక్యమత్య లోపం వల్ల మనము ఈరోజు మనకు నష్టం జరుగుతుందని మనమంతా ఐకమత్యంగా ఒకే సంఘం గా ఉండి గౌడ కులస్తులం దరికీ న్యాయం జరిగేలా మనం ముందుండి నడిపియాలని సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉండి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలని, గీత కార్మికులు ఎవరైనా ప్రమాదానికి గురైతే జిల్లా గౌడ సంఘం నాయకులకు సమాచారం ఇవ్వాలని, మన సామాజిక వర్గంలో ఉన్నత విద్యను అభ్యసించి వివిధ హోదాలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన , మాజీ సీఐ రాజమౌళి గౌడ్ , మాజీ వెటర్నరీ అధికారి డాక్టర్ రాజన్న, సహాయ సహకారంతో గౌడ సంఘం మరింత బలోపేతానికి అందరి కృషి అవసరం అన్నారు. గౌడ సంక్షేమ పథకాలు హక్కులు ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే మన అస్తిస్తాన్ని మనం కాపాడుకుంటాం కాబట్టి మనం మన పిల్లలందరినీ ఉన్నతంగా చదివిస్తూ నాయకుడిగా తయారు చేస్తూ మన ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గౌడ సంఘం బలోపేతం అందరి బాధ్యత అని, ఎవరు ఆపదలో ఉన్న అందరు తోడై ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, గ్రామ గ్రామంలో కాబోయే కాలంలో ప్రజాప్రతినిధులుగా, ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడినప్పుడే ఆర్థికంగా ఎదగగలమని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలని అన్నారు. పవిత్ర హాస్పిటల్ యజమాని మాట్లాడుతూ గీత కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే, హైదరాబాదులోని మా పవిత్ర హాస్పిటల్ కు వస్తె 10.పది లక్షల నుండి 20 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ఓదెల మండలం నాంసాని పల్లె కు చెందిన పోతుగంటి శ్రీనివాస్ గౌడ్( 101) దీపాల బోనంతో పలు రకాల ప్రదర్శనలు ఆకర్షంగా నిలిచారు.. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస్ గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏడవ,ఆరవ వార్డులో,అక్షర వికాసం ఉల్లాస్ కార్యక్రమం

**- హాజరైన ఆరవ ,ఏడవ వార్డు కౌన్సిలర్లు భాకం సాయికిరణ్,ఉట్ల వర ప్రదీప్**



**సుల్తానాబాద్,మార్చి 29 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అక్షర వికాసం ఉల్లాస్ కార్యక్రమం ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు మెప్మా ఆధ్వర్యంలో మహిళలలో చదువు లేని వారిని గుర్తించి వారికి పుస్తకాలు అందజేసి వాలంజేసి వాలంటీర్లచే విద్యాబోధన చేసి ఆదివారం, 7వ వార్డు యాదవ్ నగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏడవ వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్,ఆరవ వార్డు కౌన్సిలర్,బాకం సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టేక్రియాల్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఛత్రపతి శివాజీ,అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆదివారం భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి. ముందుగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజలో పాల్గొని మాట్లాడారు. ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఆశయాలను,అయన కీర్తిని, ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చత్రపతి అడుగుజాడల్లో నడిచేటట్టు చేయడమే మన ముందున్న లక్ష్యం అని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజలో పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని అంబేద్కర్ ఆశ సాధనకు పాటుపడాలని, అందరిలో ఐక్యమత్యం నింపాలని పిలుపునిచ్చారు. చిన్న, పెద్ద, గొప్ప, ధనవంతుడు, అనే తారతమ్యం లేని రోజు రావాలని కోరారు. అందరం సమానమే అనే నినాదం అందరిలో నిండి ఉండాలని అప్పుడే అంబేద్కర్ కు మనమిచ్చిన గొప్ప నివాళి అని గుర్తు చేశారు. అంబేద్కర్ అనే మహానుభావుడు ఇచ్చిన రాజ్యాంగం ప్రకారమే ఈరోజు దేశ రాష్టపరిపాలన సాగుతుందని అందరికీ రాష్ట్ర పథకాలు వర్తిస్తున్నాయని, అంబేద్కర్ అనే మహానుభావుడు ఇచ్చిన ఓటు హక్కు ఈరోజు పరిపాలనకు దోహదపడుతుందన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ శివాజీ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని గుర్తు చేశారు. మొట్టమొదటిసారిగా గ్రామానికి వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ దంపతులకు పోటాపోటీగా సన్మానాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కామారెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్ లు, సావిత్రి సత్యం, మహేష్, సిద్ధిక్, వాజిద్, భూపతి, మాజీ జెడ్పిటిసి కొత్తపల్లి మల్లయ్య, స్థానిక కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ శంకర్రావు, ప్రముఖ





నాయకులు బల్వంత్ రావు, కుంటి ఆంజనేయులు, సుంకరి శ్రీనివాస్, కొత్తపల్లి సుధాకర్, రవి పాటిల్, సుధాకర్, గోపాల్ రావు, అంబేద్కర్ సంఘం కార్యకర్తలు, చత్రపతి శివాజీ సంఘం కార్యకర్తలు, సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.









శ్రీనివాస రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో స్టేట్ మొదటి, రెండవ ర్యాంకులను

# కైవసం చేసుకున్న పారమిత విద్యార్థులు

### పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు

**కరీంనగర్, మార్చి 29 (జనంసాక్షి) :**
ఇటీవల శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి రాష్ట్రస్థాయిలో అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో 10వ తరగతికి చెందిన విద్యార్థి పి. ప్రణవ్ చంద్ర రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించగా, 9వ తరగతికి చెందిన విద్యార్థి కష్యప్ చెన్న రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ , సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో కొత్త రాధమ్మ, కూచిరాజ్ పల్లి లో మిట్టపెల్లి లింగయ్య లు ఇటీవల మరణించగా ఆదివారం వారి చిత్రపటాలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు. అలాగే రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న 5వ వార్డు మెంబర్ గోసిక రాజనర్సయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్




**సైదాపూర్ మార్చి 29 (జనంసాక్షి)**
ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామని, ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని దుద్దెనపల్లి గ్రామ సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామ సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్ ఆధ్వర్యంలో కరీంనగర్ కియా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్,డాక్టర్ కీర్తన పలువురు వైద్యులు హాజరై షుగర్, ఉరిక్ ఆసిడ్ బిపి,ఈసీజీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని,దాదాపు 2వందలకుపైగా ప్రజలు తరలివచ్చి పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేసిన కియో హాస్పిటల్ వారికి వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్,వార్డ్ మెంబర్లు పైడిపల్లి సమ్మయ్య,వేముల రాజు,మాజీ జడ్పిటిసి సభ్యులు గుండారపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశం, మాజీ ఎంపిటిసి మట్టెల రవి,తాటిపల్లి జితేందర్ రెడ్డి,దొమ్మటి వీరన్న, హాస్పటల్ ఉద్యోగులు రాజు,లక్ష్మణ్, శ్రీకాంత్,నరేష్, ప్రియాంక, రమ, జాకు,రేఖ,అశోక్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపెల్లి గ్రామంలో సీఎం సహాయ చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట మార్చి (29) (జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని కొత్త పెల్లి గ్రామంలో మూడు లక్షల ఇరవై మూడు వేల ఐదువందల రూపాయల సీఎం సహాయాన్ని ఇది చెక్కుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెండ భాస్కర్ ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు గుర్రం అంజా గౌడ్ ఎలుక రాజు వంగగోపాల్ రెడ్డి, బాలయ్య ఎండి ఇది మహేష్ తదితరులు పాల్గొన్నారు,



# రాగినేడులో అక్షర ఉజ్వల

### అక్షరాస్యత పరీక్షలకు హాజరైన మహిళలు

**పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) :**
మహిళలు అక్షరాస్యులుగా మారినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ కనీసం సంతకం చేసే స్థాయికి ఎదగాలని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళల కోసం ప్రత్యేకంగా అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ (ఉల్లాస్) (అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షలను నిర్వహించారు. చదువుకు వయస్సుతో సంబంధం లేదని నిరూపిస్తూ, గ్రామ మహిళలు ఉత్సాహంగా ఈ పరీక్షలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోమ కుమార్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు అందరూ అక్షరాలు నేర్చుకోవాలని, కనీసం తమ పేర్లను తామే సొంతంగా రాసుకునేలా సిద్ధం కావాలని కోరారు. ఆర్థిక లావాదేవీల విషయంలో ఇతరులపై ఆధారపడకుండా ఉండాలంటే అక్షర జ్ఞానం తప్పనిసరని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ విద్యా వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్: సులోచన, సీఏలు (సి ఎ): సుజాత, అరుణ మరియు గ్రామంలోని స్వయం సహాయక బృందాల (ఎస్ హెచ్ జి) మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ సునీత

**ముస్తాబాద్ మార్చి 29( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు ఆధ్వర్యంలో సీఎంఆర్ రెఫ్ చెక్కులు పంపిణీఎదునూరి అంజవ్వ 15000.షేక్ మొహమ్మద్ 7500 షేక్ మొహమ్మద్ 8000 రూ.పంపాణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో , 2వ వార్డ్ మెంబర్ కాసులవద శ్రీనివాస్, 8వ వార్డ్ మెంబర్ పుల్లూరి సంతోష్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ , ముస్తాబాద్ మండల యూవ నాయకులు వంగూరి దిలీప్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్.

